క్లుప్తంగా

ధర్నాను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో ఈనెల 22న నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు సాయాగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామల అమలు కోసమే ధర్నా చేపట్టినట్లు తెలిపారు. నాయకులు మురళి, రాందాస్, మోహన్, రాజేందర్, పద్మ, చంద్రయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



సిరికొండ: కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ నాయకులు కారల్‌మార్క్స్ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం పీవోడబ్ల్యూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మృతురాలికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మరోమారు ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నాయకులు రాములు, సంజీవ్, రామలత, పూజిత, లావణ్య, లత, సాయమ్మ, సత్తెవ్వ, గులాం హుస్సేన్, కృష్ణ, శివరాజ్, చిన్న గంగాధర్, జాకీర్ పాల్గొన్నారు.

నేడు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

సుభాష్‌నగర్: నగరంలోని అర్సపల్లి డీ–6 సబ్ స్టేషన్‌లో సీజీఆర్ఎఫ్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక మంగళవారం ఉదయం 10గం.ల నుంచి నిర్వహించనున్నట్లు నిజామాబాద్ టౌన్ 1 ఏడీఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ఈ1 సెక్షన్, ఈ6 సెక్షన్ పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలను విన్నవించుకోవాలని తెలిపారు. సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్మన్, మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ కిషన్, రాజాగౌడ్ పాల్గొననున్నారని తెలిపారు.

హెల్మెట్ ధరించి ప్రయాణించాలి



ఖలీల్‌వాడి: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఎస్సై యాసీన్ ఆరాఫత్ అన్నారు. నగరంలోని రెండో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద సోమవారం ఆయన వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్‌తో సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను వివరించారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో 'ప్రపంచ ఫోటోగ్రఫీ డే'ను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు రమేష్, బలరాం, శివలను క్లబ్ సభ్యులు సన్మానించారు. పృథ్వీరాజ్, శ్రీకాంత్, నారాయణగౌడ్, రఫీయొద్దీన్, వెంకట్రాంరెడ్డి, ద్యాగ ఉదయ్, తిరుపతి, శ్రీధర్, చంద్రశేఖర్, విజయానంద్ ఉన్నారు. అలాగే జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు ఉమాపతి, రాజేష్‌లను సన్మానించారు. నివేధన్ గుజరాతి, విశ్వనాథ్ రంగా తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈజీఎస్ ప్రజావేదిక



రుద్రూర్: మండలంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఈజీఎస్ ప్రజావేదిక కార్యక్రమం ముగిసింది. బొప్పాపూర్, రాయకూర్‌లో సోమవారం ప్రజా వేదిక నిర్వహించగా, హరిత హారం మొక్కల రికార్డులకు, క్షేత్ర స్థాయిలో తేడాలున్నట్లు గుర్తించామని ఆడిట్ బృందం సభ్యులు పేర్కొన్నారు. అలాగే రాణంపల్లి, సులేమాన్‌నగర్‌లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు సోషల్ ఆడిట్‌లో వెల్లడైంది. ఆయా గ్రామాలకు సంబంధించి ఉపాధి సిబ్బందిపై చర్యలు తీసుకోనున్నట్లు సంబంధిత అధికారి సాయగౌడ్ సోమవారం వెల్లడించారు. విజిలెన్స్ అధికారి నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్ఆర్‌పీలు అంజాగౌడ్, సాయిలు, ఆడిట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



సీపీ కల్మేశ్వర్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు



నగరంలో మున్సిపల్ కమిషనర్ మకరందుకు..



కోటగల్లీలోని మార్కండేయ ఆలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘు ప్రతినిధులు





నగరంలో మార్కండేయుడికి పూజలు నిర్వహిస్తున్న పద్మశాలీలు.. బోర్గాం(పి)లో..

సాక్షి నెట్‌వర్క్: సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అక్కలు, చెల్లెల్లు తమ అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి, ఆశీర్వదించారు. అనంతరం స్వీట్లు తినిపించుకున్నారు. తోబుట్టువులకు కట్నకానుకలు అందజేశారు. అలాగే రాఖీ పౌర్ణమి సందర్భంగా నగరంతో పాటు పలు మండలాలు, గ్రామాల్లో పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. యజ్ఞోపవీత కార్యక్రమం నిర్వహించి జంధ్యాలు ధరించారు. అనంతరం పద్మశాలీలు ఒకరినొకరు రాఖీలు కట్టుకున్నారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందికి మహిళా ఉద్యోగినులు రాఖీలు కట్టారు. విద్యాసంస్థల్లో విద్యార్థినులు విద్యార్థులకు, టీచర్లకు రాఖీలు కట్టారు.

సోదరభావానికి ప్రతీక రాఖీ పండుగ

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్/నిజామాబాద్‌అర్బన్ : సోదరభావానికి ప్రతీకగా నిలిచే పండుగ రాఖీపౌర్ణమి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని ఓం శాంతి బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్, తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులు సోమవారం ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలో ఏ దేశంలో లేని పండుగ కేవలం మన భారతదేశంలో జరుపుకోవడం గొప్పవిషయమన్నారు. సోదరులు, సోదరీమణులకు రక్షగా ఉండాలని, మనమంతా ఈ దేశానికి రక్షగా ఉండాలని సూచించారు. అనంతరం సమగ్రశిక్ష ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. అంబదాసరావు, స్వప్న, సుప్రజ, రాజమణి, ప్రశాంతి, అన్నపూర్ణ, సుజాత, శేఖర్, సుభారాణి, భారతి, గంగాధర్, సుష్మా, వనజ, అనూష, రజిని, ప్రశాంతి, సరస్వతి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు రాఖీలు కట్టి సన్మానిస్తున్న మహిళలు



ధర్పల్లిలో..



బ్రాహ్మణపల్లిలో..



జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావుకు రాఖీ కడుతున్న చెల్లెలు..



డీపీఆర్‌వో సిబ్బంది మాజిద్‌కు రాఖీ కడుతున్న చిన్నారి



నగరంలో సోదరుడికి రాఖీ కడుతున్న ఇందల్వాయి మాజీ జెడ్పీటీసీ గడ్డం సుమనరెడ్డి



సామాజిక వేత్త మంచాల జ్ఞానేందర్‌కు రాఖీ కడుతున్న సోదరి





అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌లకు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు, చిన్నారులు



డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ రమేష్‌రెడ్డికి..





చంద్రశేఖర్‌కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు రాఖీలు కడుతున్న టీచర్, ఆయాలు.. పడకల్‌లో..



ధర్పల్లి మండలంలో..



సిరికొండలో..



డిచ్‌పల్లిలో..

నగరం జలమయం

- భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై నిలిచిన వర్షపునీరు
- ఇబ్బందులు పడ్డ నగరవాసులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలో సోమవారం గంటపాటు భారీ వర్షం కురిసింది. దీంతో నగరంలోని ప్రధాన రోడ్లు, లోతట్టు ప్రాంతాలు, పలు వీధులు జలమయంగా మారాయి. నగరంలోని ప్రధాన రోడ్లపై వర్షపు నీరరు భారీగా నిలిచి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా కలెక్టరేట్ చౌరస్తా, బస్టాండ్, ఎల్ఐసీ చౌరస్తా, పూలంగ్ చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్, బోధన్ రోడ్ ప్రాంతాలలో వర్షపు నీరు భారీగా నిలిచింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వరద నీరు రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. శివారు ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి, చెరువులను తలపించాయి. జిల్లా కేంద్రంలోని నార్త్, సౌత్ మండలాల్లో అత్యధిక వర్షపాతం కురిసింది.నార్త్ మండలంలో 7.3 సెంటీమీటర్ల వర్షపాతం. సౌత్ మండలంలో 8.3 సెం.మీ వర్షపాతం నమోదయింది.

అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు..

మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉండడంతో మున్సిపల్ అధికారులు అప్రమత్తం అయ్యారు. మున్సిపల్ కమిషనర్ మకరంద్ వెంటనే స్పందించి అత్యవసర బృందాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సిబ్బందిని 24 గంటలపాటు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు జరగకుండా యంత్రాంగం ముందస్తు చర్యలతోపాటు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షం సూచనలు ఉండడంతో డ్రెయినేజీలు, కల్వర్టుల వద్ద మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు వర్షం నీటిని బయటకు పంపించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రతి డివిజన్‌లో స్థానిక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్ అంతరాయం

నిజామాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లపై వర్షపునీరు చేరింది. రైల్వేకమాన్ వద్ద భారీగా నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైల్వేస్టేషన్ ఎదురుగా వర్షపునీటిలో బస్సు మునగడంతో రెండుగంటలు ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి బస్సులన్నింటిని డిపో తరలించారు.



రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్‌కు వెళ్లే దారిలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



నగరంలోని రైల్వే కమాన్ వద్ద వరద నీటిని మోటారు సాయంతో బయటకు పంపుతున్న సిబ్బంది



నగరంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు నిలిచిపోయిన బస్సులు



పాత కలెక్టరేట్ చౌరస్తా వద్ద రోడ్డుపై వర్షపునీరు



హరిత హోటల్ సమీపంలో..



ద్వారకనగర్ కాలనీలో..

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	160
	(కిలోకు)	లైవ్	110
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	86,200
22 క్యారెట్స్	68,357	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	35	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	50	70	కరివేపాకు	50	70
మెంతికూర	50	80	దామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35 మిస్టర్ బచ్చన్(తెలుగు)-1.30,7.35
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)- 10.30 తంగలాన్(తెలుగు)-1.30,7.35 ఆయ్(తెలుగు)-4.35,10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్(తెలుగు)- 10.20, 10.40 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)-1.25, 7.30 స్త్రీ-2(హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-9.00, 7.05 మిస్టర్ బచ్చన్(తెలుగు)-12.25, 10.30 స్త్రీ-2(హిందీ)-3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.10, 7.15 డబుల్ ఇస్మార్ట్(తెలుగు)-12.35, 10.40 కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 4.00
స్క్రీన్-3	స్త్రీ-2(హిందీ)-9.50,1.05,10.40 ఖేల్ ఖేల్ మెయిన్(హిందీ)- 4.20 తంగలాన్(తెలుగు)-7.20
స్క్రీన్-4	తంగలాన్(తెలుగు)-9.30, 12.50, 4.10, ఆయ్(తెలుగు)-7.30 వేదా(హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15 , 2.15 ఆయ్ (తెలుగు)-6.15,9.15
నటరాజ్	స్త్రీ-2(హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్(తెలుగు)
లలితామహాల్	డబుల్ఇస్మార్ట్(తెలుగు)

రుణమాఫీ కాలేదని సొసైటీకి తాళం



పాల్దా సొసైటీకి తాళం వేసి, నిరసన తెలుపుతున్న రైతులు

నిజామాబాద్ రూరల్: రుణమాఫీ కాలేదని రైతులు మండలంలోని పాల్దా సొసైటీ గేటుకు తాళం వేశారు. సొసైటీ పరిధిలో 138 మందికి రైతులకు రుణమాఫీ కాలేదని సోమవారం సొసైటీ ఎదుట ధర్నా నిర్వహించారు. తాము మాఫీకి అర్హులమైనా జాబితాలో పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. సొసైటీ చైర్మన్ కొలాస్ శ్రీనివాస్ రైతుల సమస్యను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

జక్రాన్‌పల్లి: ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల పంట రుణాలను మాఫీ చేయాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అర్గుల్‌లో సోమవారం రైతు నాయకుడు ఇట్టెడి లింగారెడ్డి అధ్యక్షతన నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల రైతు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షలు రుణ మాఫీ చేయాలన్నారు. రుణమాఫీ, రైతు సమస్యలపై ఉద్యమ కార్యచరణను రూపొందించడానికి ఈ నెల 24న మైత్రి గార్డెన్‌లో రైతులందరితో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు ప్రభాకర్, దేవరాం, తిరుపతిరెడ్డి, నక్క భూమారెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, మంతెన గంగారాం, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జైడి భాస్కర్ పాల్గొన్నారు.

